5. కరుణ లేని సమాధీ – నిరతము నన్నుఁ – జెరపట్టి యుంచగలవే = వరదుండు క్రీస్తుండు – వర దూత సేనలతోఁ – బరివేష్టితుండై యదిగో – నరుదెంచుచున్నాఁడు ॥లేచు॥

6. మరణమా నీ ముల్లేది – నరులను నింక – వెఱపించు చుండగలవే = మరణ సంహారుండు – మహిమతో నరుదేరన్ – మరణం బదుగుబడి య – మర త్వంబిఁక నుందున్ ॥లేచు॥

7. మరణంబు నొందలేదా – ప్రభు యేసు నీ – చెఱయందు నుండలేదా = పరమేశు తనయుండు – మరణ సమాధులన్ – పరిపూర్ణముగ గెల్చి – చెఱను జెరగపట్టెను ॥లేచు॥

8. మంగళములు పాడరే – క్రీస్తుకు జయ – మంగళములు పాడరే = మంగళములు పాడి – మంగళ ప్రదుఁడైన – శృంగార రాజునకు = సంగీతంబులతోడ మంగళములు పాడరే ॥లేచు॥

– మేడికాయల సాధువు

## 497 *When the trumpet of the Lord shall sound*

1. అంత్య దినమందు దూత
బూర నూదు చుండగా
నిత్యవాసరంబు తెల్లవారగా
రక్షణందుకొన్నవారి
పేళ్లు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందునచ్చటన్
॥నేను కూడ – చేరియుందున్
నేను కూడ – చేరియుందున్
నేను కూడ – చేరియుందున్
నేను కూడ – చేరి యుందు నచ్చ
టన్॥

2. క్రీస్తునందు మృతులైన
వారు లేచి క్రీస్తుతో
పాలుపొందునట్టి యుదయంబునన్
భక్తులార కూడిరండి
యంచు బిల్చుచుండగా
నేను కూడా చేరియుందు నచ్చటన్.

3. కాన యేసుసేవ ప్రత్య
హంబు చేయుచుండి నే
క్రీస్తునద్భుతంపు ప్రేమచాటున్
కృప నొందు వారి పేళ్లు
యేసు పిల్చుచుండగా
నేను కూడ చేరియుందునచ్చటన్



## 498 *Safe in the arms of Jesus*

1. యేసుని చేతులందు
యేసుని రొమ్మునన్
నాకు నభయమందు
అందె పరుండెదన్
కీర్తన వింటివా?
నా మన మందునుండి
పొందు సుఖం బహో!
॥ యేసుని చేతులందు
యేసుని రొమ్మునన్
నాకు నభయమందు
యందె పరుండెదన్ ॥

2. యేసుని చేతులందు
మిక్కిలి క్షేమము
జేరెద నింక నాక
ఏ దుఃఖ బాధలైన
నచ్చోటఁ జేరవు
పాపపు భీతిబాధ
లంటవు నన్నటన్
కన్నీరు సందియంబుల్
కొన్ని దినా లిటన్

3. యేసె నా యాశ్రయంబు
నాకై చావొందెఁగా
గొల్గోతయందు నుందు
నా గురి సర్వదా
చీఁకటి దాఁటుదాఁక
నోర్పుతో నుండెదన్
జేరెద నుండెదన్
మంచును నమ్మెదన్

– ఫ్రాన్సెస్ జీన్‌వేన్ ఆల్‌స్టీన్

అను : పి. షూల్టె

## 499 *There's a land that is fairer than day*

1. రవికాంతిని మించినదౌ
ఒక దేశము దూరమున
వరభక్తులు చూచెదరు
తండ్రి యాశ్రయ మిచ్చునటన్
॥ అహహా త్వరలో
మేము చేరుదు మా స్థలమున్
అహహా త్వరలో
మేము చేరుదు మా స్థలమున్ ॥

2. దుఃఖబాధలు లేక సదా
పూర్ణశాంతినిఁ బొందుచును
పరిశుద్ధుల కీర్తనలు
అందు నెప్పుడు బాడుదుము.

3. ప్రేమ సాగరుఃడౌ జనకున్
మాకు నిచ్చిన మేలులకై
మా కృతజ్ఞత జూపుచును
నిత్యమున్ స్తుతి యించెదము

అను : జాన్ అబెర్లీ